మళ్లీ ఆశీర్వదించండి.. అభివృద్ధిచేస్తా

గోల్నాకలో ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

● ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

గోల్నాక, అక్టోబర్ 31 : అంబర్‌పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. గడపగడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అంబర్‌పేట నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ మళ్లీ తనను ఆశీర్వదించాలని ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గోల్నాక డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వడ్డెరబస్తీలో ప్రారంభమైన ప్రచారం అన్నపూర్ణనగర్ మీదుగా లాల్ బాగ్ దాకా కొనసాగింది. వందలాది మంది బీఆర్ఎస్ పార్టీ శ్రేణులుతో కలసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంబర్‌పేట నియోజకవర్గంలో గత నాలుగున్నరేండ్లలో జరిగిన అభివృద్ధి, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు జై కొడుతూ స్థానిక మహిళలు హారతులు ఇచ్చి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గ అభివృద్ధిని వివరిస్తూ తనను మళ్లీ ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వడ్డెరబస్తీలో కాలేరుకు హారతి ఇస్తున్న మహిళలు

అన్నపూర్ణనగర్‌లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోని వివరిస్తున్న కాలేరు వెంకటేశ్

గోల్నాక డివిజన్‌లో చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

గోల్నాక డివిజన్‌లో పాదయాత్ర చేస్తూ తనను ఆశీర్వదించాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

బీఆర్ఎస్ గెలుపు తథ్యం..

బాగ్‌అంబర్‌పేట బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, అక్టోబర్ 31: తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ గెలవడం తథ్యమని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని అంబర్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బాగ్ అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో స్థానిక త్రిశూల్ కన్వెక్షన్‌లో జరిగింది. దీనికి ఎమ్మెల్యే కాలేరు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వంపై పూర్తి భరోసా ఉందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో అత్యధిక అభివృద్ధి పనులు చేశానని బూత్ కమిటీ సభ్యులకు తెలిపారు. అట్టి అభివృద్ధిని, సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని చెప్పారు. మళ్లీ బీఆర్ఎస్ వస్తేనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందని ఓటర్లకు చెప్పాలని సూచించారు. బూత్ స్థాయిలో ఉన్న ఓటర్లను కూడా కలిసి వివరించాలని అన్నారు. కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బి. రవీందర్‌రావు, పి.గెల్వయ్య, అఫ్రోజ్‌పటేల్, శ్రీరాములుముదిరాజ్, ఎర్ర బోలు నర్సింహారెడ్డి, ఎడ్ల నరేందర్, మిర్యాల రవీదర్, మల్లారెడ్డి, టి.రమేశ్, శివాజీయాదవ్, జె.బాల్‌రాజు, శ్రీహరి, మిర్యాల శ్రీను, బాలకృష్ణగౌడ్, గూళ్ల యాదగిరి ముదిరాజ్, కె.శ్రీనివాస్, జమీల్, స్వరూప, పద్మజముదిరాజ్, ప్రసూన, శారద, రజిని, కావ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌తో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు శ్రీజిత్, అశోక్‌యాదవ్, భీమారావు, చందు, విజయ్

అంబర్‌పేట, అక్టోబర్ 31: నల్లకుంట డివిజన్‌కు చెందిన పలువురు బీజేపీ నాయకులు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. డివిజన్‌లోని శివానందనగర్‌కు చెందిన నాయకులు శ్రీజిత్, అశోక్‌యాదవ్, భీమారావు, చందు, విజయ్, శివప్రసాద్, నర్సింగ్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంబర్‌పేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చేసిన అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నామని చెప్పారు. ఆయన గెలుపుకోసం కృషి చేస్తామని వారు తెలిపారు.

రెండోసారి గులాబీ జెండా ఎగురవేస్తాం

కాచిగూడలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రాంచందర్‌రాజు తదితరులు

కాచిగూడ,అక్టోబర్ 31: సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే రెండవసారి అంబర్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాయని మాజీ కార్పొరేటర్ రాంచందర్‌రాజు అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలని కోరుతూ కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎర్ర బీష్మాదేవ్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని మోతిమార్కెట్, చెప్పులబజార్ తదితర ప్రాంతాల్లో మంగళవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, పాట్కూరి శ్రీనివాస్, రవీందర్‌యాదవ్, డాక్టర్ శిరీషాయాదవ్, ఓం ప్రకాశ్‌యాదవ్, దాత్రిక్ నాగేందర్‌బాబ్జి, మహేశ్‌కుమార్, బబ్లూసింగ్, శేషు, బి. కృష్ణా గౌడ్, పాండురంగ, శ్రీకాంత్‌యాదవ్ పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి ఉత్సవాలు

భారత మాజీ ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతి ఉత్సహాలను పురస్కరించుకుని కాచిగూడ నింబోలి అడ్డా కార్యాలయంలో మంగళవారం కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేశ్ యాదవ్ సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, సుభాష్‌పటేల్, కృష్ణకుమార్, అరవింద్, భీంరాజ్, ఆర్. సంతోష్, సునీల్, సూలం రవి యాదవ్, దిలీప్, నాగు, వాసు, ఎం.నర్సింగ్‌రావు, సత్యనారాయణ, బాలప్రసాద్, లావణ్య పాల్గొన్నారు. – కాచిగూడ, అక్టోబర్ 31

రైల్లోంచి పడ్డ బాలుడు.. తీవ్ర గాయాలు

గుర్తుతెలియని బాలుడు

కాచిగూడ, అక్టోబర్ 31: ప్రమాదవశాత్తు రైల్లోంచి పడి చిన్నారికి తీవ్ర గాయాలైన ఘటన కాచిగూడ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని మూడున్నర సంవత్సరాల బాలుడు సోమవారం రాత్రి యాకత్‌పుర–ఉప్పుగూడ రైల్వేస్టేషన్‌ల మధ్య గుర్తు తెలియని రైలోంచి పట్టాల పక్కన తీవ్ర గాయాలతో పడి ఉన్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బాలుడిని చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. ప్రస్తుతం చావుబతుకుల మధ్య బాలుడు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బాలుడి వివరాల కోసం 8143807592లో సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.